# చెప్పులు

అవసరాల నారాయణ రావు



పెళ్ళి కూతుర్ని చేసినప్పుడు పాదాలకు పూసిన పారాణి ఇంకా ఆరలేదు.

"నే నీ ముష్టి సంబంధం చస్తే చేసుకోను!" ఉన్నట్లుండి అమాంతంగా ఓ బాంబు విసిరింది పెళ్ళికూతురు.

తండ్రి గుండె ఆగిపోయి నంత ప నయింది. తల్లి స్పృహ తప్పి పడిపోయింది.

'కట్నం బాపతు అరవై వేలూ ముట్ట చెప్పేశాం! పెళ్ళి మంటపానికి రెండు రోజులకూ నాలుగు వేలు కట్టేశాం! వంట బ్రాహ్మణులకూ, బాజా భజంత్రీలకూ, బాండు మేళానికీ, పాలకూ, పెరుక్కీ - ఇలా అన్నింటికీ నగానికి పైగా డబ్బు చెల్లించేశాం!

పెళ్ళికి చూస్తే పట్టుమని మూడు రోజు లయినా లేదు. వ ద్దనుకుంటే, అందరికీ తెలియపరచే అవకాశం, వ్యవధి లేదు. రేపు సాయంకాలం - ఎల్లుండి ప్రొద్దుట కల్లా సగానికి పైగా బంధువులు దిగిపోతా రు. వా ళ్ళందరికీ ఏం సంజాయిషీ చెప్పుకోము? నలుగురిలోనూ నవ్వుల పాలైపోతాం. అందరూ 'ఛీ!' అంటారు మొహం మీదే! అన్నింటికీ మించి, చే జేతులా ఈ వేళ ఇలా చేసుకుంటే, రేపు మళ్ళీ సంబంధాలు ఎలా వస్తాయ్? పిల్ల బ్రతు కేమయ్యేను?

తండ్రి వసంతరావుగారికి మతిపోయింది. తల్లి రత్నమాల గంగవెర్రు లెత్తి పోయింది.

నచ్చచెప్పటానికి ప్రయత్నించి విఫలులై, పెళ్ళికూతురి అమ్మమ్మా, తాతా తల పట్టు క్కూర్చున్నారు.

పెళ్ళి పనుల్లో సాయం చెయ్యటాని కనీ వారం రోజులు ముందే వచ్చిన పినతల్లులూ, పినతండ్రులూ, మేన మామలూ దిక్కుతోచక ఎక్కడి వాళ్ళు అక్కడ చతికిలబడిపోయారు. ఎక్కడి పను లక్కడ స్తంభించిపోయాయ్!

అంతవరకూ ఎంతో సందడిగా, కోలాహలంగా ఉన్న పెళ్ళి వారి ఇల్లు కాస్తా ఒక్కసారిగా మూగపోయింది. ఎక్కడ చూసినా ఏదో వికృతి. నిశ్శబ్దత.

అప్పుడే ఆటో దిగి, హాలులో అడుగు పెట్టిన పెళ్ళికూతురి పెద్ద మేనమామ రవిచంద్రకు అక్కడి వాతావరణం అంతా ఏదో వింతగా, విడ్డూరంగా కనిపించింది. కళ్యాణ ప్రాసాదానికుండే కళ, శోభ కొట్టవచ్చినట్లు లోపిస్తూ కనిపించే సరికి దడ పట్టుకుంది. సరాసరి తిన్నగా వెళ్ళి అక్కనూ, బావనూ అడిగాడు.

అమ్మనూ, నాన్ననూ సంప్రదించాడు. అసలు విషయాన్ని అవగాహన చేసుకున్నాడు.

**ముహూర్తానికి మూడు రోజులుందనగా పెళ్ళి వద్దని భీష్మించుకు కూర్చుందా పెళ్ళికూతురు. "అన్నింట్లోనూ రాజీ పడలేము" అన్న ఆమె తిరస్కారానికి కారణమైన 'వాటి' కథ.**

"అమ్మా ఛాయా! ఛాయా! ఓసారి తలుపు తీయ్."

తలుపులు లోపల బిగించి కూర్చున్న ఛాయ వలక లేదు.

"ఛాయా! ఓసారి తలుపు తీయమ్మా!" తలుపు మీద మళ్ళీ కొడుతూ పిలిచాడు పిల్ల పెద్ద మేనమామ రవిచంద్ర.

"ఏం మామయ్యా! ఎందుకూ? నువ్వూ నూరిపోయటాని కేనా?" తలుపు తీస్తూనే అడిగింది ఛాయ గంభీర స్వరంతో.

"కాదు! నూరి పొయ్యటానికి నే నెంతటి వాణ్ణమ్మా?"

"మరి!" అడిగింది ఛాయ.

మంచానికి దగ్గరగా ఉన్న కుర్చీ లాక్కుని కూర్చున్నాడు రవిచంద్ర. మేనమామకు దగ్గరగా మంచం మీద కూర్చుంది ఛాయ.

"నీకు నూరిపోయవలసిన అవసరం లేదని నాకు తెలును. నువ్వు ప్రాజ్ఞురాలివి. విద్యావంతురాలివి. బోలెడు లోక జ్ఞానం, విషయ పరిజ్ఞానం అన్నీ ఉన్న దానివి."

పెద్ద మేనమామ ధోరణికి విస్తుపోతూ, క్షణం పాటు మొహంలోకి అదోలా చూసింది ఛాయ.

"నిర్ణయం తీసుకునే వయసూ, హక్కూ, అధికారం నీ కున్నాయ్. ఏ వ్యక్తి అయినా, ఏ విషయంలో నైనా, ఏ నిర్ణయం తీసుకున్నా ఆ నిర్ణయానికి వెనుక ఒక కారణం ఉంటుంది. ఆలోచన, విచారణ ఉండి తీరుతాయ్. ఒప్పుకుంటావా?" ఛాయ కళ్ళలోకి సూటిగా చూశాడు రవిచంద్ర.

ఏకీభవిస్తూన్నట్లు తల ఊపింది ఛాయ.

"కుర్రాడు చూస్తే ఇంజనీర్. నెలకు నాలుగు వేలొస్తాయ్. చక్కగా నొక్క కొడుకు. వెనకాల ఏ బాదర బందీ లేదు. బోలేడు ఆస్తి. నెత్తి మీద పెట్టుకుని చేసుకోవలసిన సంబంధం. ఈ సంబంధం దొరికినందుకు నువ్వెంతో అదృష్టవంతురాలి వని మే మంతా సంబరపడిపోయాం. ఇలాంటి..."

> **ఉప్పు-పులుపు**
>
> **శ్రీను బడిలో విద్యార్థి. వాళ్ల మాస్టారు ఇలా ప్రశ్నించాడు.**
>
> **"ఉగాది పచ్చడిలో తీపి, ఉప్పు, పులుపు ఎందుకు కలుపుతారురా శ్రీనూ?"**
>
> **"ఆడా, మగా చూడకుండా అందరినీ ప్రేమించమని సార్"**
>
> **కాళిశెట్టి భావన్నారాయణ [పాల్వంచ]**

"ఆస్తి, హోదా, ఆదాయం... ఇ వొక్కటే కాదు మామయ్యా ప్రధానం."

"అవును నిజమే! ప్రధానమైనవి ఇంకా ఎన్నో ఉంటాయ్! కాని, ఒక్క విషయం. ప్రతీ మనిషి లోనూ మనం ఆశించే అన్ని విలువలూ ఉండవు. మనం మనుమలం. ఉన్న వాటిని గుర్తించాలి, లేని వాటిని మర్చిపోవాలి."

అలా అని, అన్నింట్లోనూ రాజీ పడలేం మామయ్యా!

ప్రతీసారీ మధ్య నున్న విభజన రేఖను చెరిపి పారేస్తూంటూంటే చూస్తూ ఊరుకోలేం.

ఈ విషయంలో ఇంక నన్ను ఇబ్బంది పెట్టకు మామయ్యా! అన్నీ క్షుణ్ణంగా తర్జన భర్జన చేసుకునే ఈ నిర్ణయాని కొచ్చాను. ఫలితం ఎటువంటి దైనా ఇది తిరుగులేని నిర్ణయం. దయచేసి, నన్ను ఒంటరిగా విడిచిపెట్టండి! లీవ్ మి ఎలోన్. ప్లీజ్!"

చటుక్కున లేచి నించుంటూ, చేతులెత్తి దణ్ణం పెట్టింది.

ఛాయ అందరి లాంటి పిల్ల కాదు. ఓ విలక్షణమైన వ్యక్తిత్వం కల అమ్మాయి. దృఢ వైఖరి తన ప్రత్యేకత. ఇహ ప్రయత్నించి ప్రయోజనం లేదు. అంతా దేవుడి మీద భారం వేసి వదిలెయ్యటం తప్ప, ఇప్పు డిహ చెయ్యగలిగే దేమీ లేదు అనుకుని తల వంచుకుని, నేల చూపులు చూసుకుంటూ బయటి కొచ్చేశాడు రవిచంద్ర.

*** *** ***

"విజ్ఞప్తి!...

అనివార్య కారణాల వల్ల అవత లెల్లుండి ఆదివారం, అంటే 14-5-89 జరుగవలసిన వివాహం ర ద్దయింది...

'నమ్ మారేజెస్, మే డిన్ హెవెన్, నీడ్ టు బి కాన్సెల్డ్ నమ్‌టైమ్స్ ఆన్ ఎర్త్!'


బంధువులకూ, ఆహూతులకూ నా మూలంగా కలిగిన ఇబ్బందికీ, అసౌకర్యానికీ చాలా చింతిస్తున్నాను.


దయచేసి మన్నించండి!

- ఛాయ."

**తెల్లవారేసరికి** షామియానా ఉండవలసిన ఇంటి ముందు, సగం అచ్చ తెలుగులో, సగం ఆంగ్లంలో తాటికా యంత అక్షరాలతో పెద్ద బోర్డ్. అదే సందేశంతో ఆ నాటి ప్రముఖ దినపత్రికలలో ప్రకటన.

స్టీల్ కాన్ చేత్తో పట్టుకుని పాలకు వెళ్తూన్న పట్టాభి ఆ బోర్డు చూశాడు. చూసీ చూడగానే వెళ్ళి రామారావుకు చెప్పాడు



రామారావు భీమారావు చెవిలో ఊదాడు. అలా రావు లందరూ చెప్పుకుంటూంటే, ఒక రిద్దరి ఆడవాళ్ళ చెవిన బడింది. అలా అలా పాకిపోయింది.

జనం తండోప తండాలుగా రావటం, బోర్డు ముందు నుంచుని చదవటం, నవ్వుతూ ఇంటివైపోసారి చూసి వెళ్ళిపోతూండటం!

ఇంట్లో వా ళ్ళందరికీ తల తీసేసిన ట్లనిపించింది. కాని, ఛాయకు ఏమీ అనిపించలేదు. ఆమె తీరే వేరు.

అభ్యుదయ మహిళా సంఘం అధ్యక్షురాలూ, సుప్రసిద్ధ న్యాయవాదీ అయిన అనూరాధ వచ్చి ఛాయను ఇంటర్వ్యూ చేసింది. ఎప్పుడు ఎలాంటి సహాయం, సేవలూ కావా లన్నా సంతోషంగా, ఉచితంగా అందిస్తానని హామీ ఇచ్చి వెళ్ళింది.

పీడిత వనితావాణి పేరిట ఉన్న మరో సంస్థ అధ్యక్షురాలూ, సాంఘిక కార్యకర్త లలిత ఇంటర్వ్యూ చేసి, శభాష్ అని వీపు తట్టి "నీ లాంటి ఛాయలు ఈ దేశానికి చాలా మంది కావా లమ్మా. నీకు తోడుగా ఉంటాము. గో అహెడ్!" అంటూ ప్రోత్సహించింది.

ఆకాశవాణి వా ళ్ళొచ్చారు. ఆహ్వానాన్ని అందించి వెళ్ళారు. దూరదర్శన్ వా ళ్ళొచ్చారు. తరుణీ తరుణంలో చిన్న తెర మీది కెక్కిస్తాం అన్నారు.

*** *** ***

"మామగారు కాబోయి, అవకుండగా పోయిన శ్రీ పురుషోత్తమరావుగారికి -

"మీరు పెద్దలు, పూజ్యులు, పితృ సమానులు. నమస్కారం!

"మీ ఇంజినీర్ అబ్బాయ్ సర్వోత్తమరావుతో నాకు వివాహం నిశ్చయ మయింది. కాని, అనివార్య కారణాల వల్ల మీ నంబంధం మేం రద్దు చేసుకోవలసి వచ్చింది. పెళ్ళికి ముందు మీకు మా నాన్నగారు కట్నంగా ముట్టచెప్పిన అరవై వేల రూపాయలూ దయచేసి వెంటనే వాపను చెయ్యవలసిందిగా కోరుతున్నాను.

"మీకూ ఆడపిల్ల లున్నారు. నా ప్రార్థన మన్నించి, వెంటనే సొమ్మును పంపించే ఏర్పాటు చేస్తారని నమ్ముతూ -

- ఛాయ."

తిరుగు టపాలో ఛాయకు జవా బొచ్చింది.

"శ్రీ పురుషోత్తమరావుగార్కి!...

"మీ ఉత్తరం అందింది.

ఏమిటీ!... మీరు కట్నం తీసుకోలేదూ!?... మా నాన్నగార్ని వెయ్యి వెయ్యికీ తడిగుడ్డను పిండినట్లు పిండిన నంగతి మరచిపోయారా? కాయకూరలు బేరమాడినట్లు బేరమాడిన విషయం గుర్తు లేదూ!?

ఇంకా పెళ్ళికి ఆడపిల్ల లున్నా రన్న నంగతి కూడా మరచిపోయి, మీరు ఇలా ఇంత నిర్లజ్జగా బొంకటం చాలా అసహ్యంగా ఉంది. బాధ్యత గల ఒక తండ్రిగా, నీతి నిజాయితీ గల ఒక పౌరుడిగా మీ నుంచి నేను ఆశించిన జవా బిది కాదు.

"అడ్డంగా బొంకినంత మాత్రాన, సొమ్ము మీదై పోతుందన్న ధీమా మీ కుంటే అది పొరబాటు.

## రక్త లిఖిత గ్రంథం

కృషితో నాస్తి దుర్భిక్షం - అన్నట్లు శ్రమైక జీవికి కార్యఫలం సిద్ధిస్తుం దనేది నిజం. 12వ శతాబ్దంలో జపాన్ చక్రవర్తి సుటోకా అకారణంగా దేశ బహిష్కృతు డయ్యాడు. దేశానికి దూరున్న కొండల మధ్య ఉన్న ఓ గృహంలో నిర్బంధితు డైనాడు. అయితే చక్రవర్తి తనలోని సృజనాత్మక శక్తిని చంపుకోలేక, బౌద్ధ మతానికి సంబంధించిన 'లంకవ్ సూత్ర' అనే గ్రంథాన్ని తన సొంత రక్తం సిరాగా వాడి రాశాడు. దాదాపు 10,500 పదాలున్న ఆ గ్రంథంలో మనిషికి సత్యం, అహింస ఎలా ఎల్ల వేళలా తోడుంటాలి, మనిషికి నిస్వార్థంగా ఉండడం ఎంత ఉపయోగం మొదలైనవన్నీ వివరించాడు. చక్రవర్తి స్వయంగా బౌద్ధ మతానికి చెందిన వాడవడం వల్ల, తన ఆరాధ్య దైవమైన బుద్ధుడే తనను ఆదుకో గలడని గట్టిగా విశ్వసించాడు. ఆయన శ్రమ ఫలానికి దైవానుగ్రహం తోడై, సుటోకా 1144లో తిరిగి అధికారం చేజిక్కించుకొని, మరో రెండు దశాబ్దాలపాటు ఏకచ్ఛత్రాధిపత్యంగా దేశాన్ని పాలించాడు.

'అన్వేషి' [హైదరాబాదు]

ఎలా రాబట్టుకోవాలో నాకు బాగా తెలును. దేశంలో చట్టాలూ, న్యాయస్థానాలూ, పోలీసు శాఖలూ లేకపోలేదు.

"మీరు తలపెట్టిన అన్యాయం లాంటి వాటిని అరికట్టడానికీ, ప్రతిఘటించడానికీ దేశంలో ఎన్నో సంఘాలూ, సమాజాలూ, స్వచ్ఛంద సంస్థలూ, ఎంతోమంది స్వచ్ఛంద సేవకులూ ఉన్నారు. నారీ లోకం అంతా ఒకటై, మిమ్మల్ని వీధి కీడుస్తుంది!

"మీ వ్యక్తిగత గౌరవాన్నీ మీ కుటుంబ ప్రతిష్ఠనూ బజారుపాలు చేసుకోకండి! జీవితాలతో చెలగాట మాడ కండి! మర్యాదగా సొమ్ము వెంటనే పంపించండి. వారం రోజులు మీకు గడు విస్తున్నాను.

- ఛాయ"

*** *** ***

వసంతరావుగారు, ఆయన భార్య రత్నమాల, ఛాయ హాలులో కూర్చుని పిచ్చాపాటీ చెప్పుకుంటున్నారు.

"గుర్... గుర్... ర్ర్ ర్ర్ ర్ర్"

"చూడమ్మా! ఎక్కణ్నుంచో ఫో నొచ్చి నట్లుంది."

తండ్రి పురమాయించగా, వెళ్ళి రిసీవర్‌ను ఎత్తింది ఛాయ.

"హల్లో! ఛాయ హియర్!"

"హల్లో! ఛాయా! నేను భారతిని... హౌ ఆర్ యూ మాన్?" అవతలి కంఠం.

"హాయ్ భారతి! వాట్ న్యూస్!?"

"న్యూస్ నువ్వే చెప్పాలి. అన్నట్లు ఆ పురుషోత్తమరావుగారు నీ కట్నం సొమ్ము వాపసు ఇచ్చేశాడా?"

"కట్నం బాపతు అరవై వేలూనా? ఇచ్చేశాడే. కాకపోతే, సింహస్వప్నం అయి, ఆయన గుండెల మీద కూర్చోనూ?"

పురుషోత్తమరావ్ అనే నరికి వసంతరావుగారు, రత్నమాల టెలిఫోన్ సంభాషణను ఆసక్తిగా వినటం మొద లెట్టారు.

"వా ళ్ళబ్బాయికి పెళ్ళి అయిం దటేవ్! విన్నావా?"

"ఏమిటి? వా ళ్ళబ్బాయికి పె ళ్ళయిందా? ఆ ఇంజినీ రబ్బాయికా?"

"ఆ అవునే. అతగాడికే."

"ఎవ రమ్మాయి నిచ్చా రేంటి?"

"ఇం కెవరూ మన క్లాస్‌మేట్ పద్మ లేదూ. దాన్ని!"

"ఏమిటీ, పద్మ నిచ్చారా?"

"అవునే."

"మరి, ఆ పురుషోత్తముడు పద్మ పాదాలకు పారాణి పూసి పెళ్ళికూతుర్ని చేస్తున్న వేళ, మా నాన్నగార్కి చెప్పినట్లు పద్మ వాళ్ళ నాన్నగారికి కూడా ఫోన్ చేసి, 'కాశీయాత్ర కెళ్ళే టప్పుడు మా వాడికి అయిదో ఆరో పెట్టి పేవ్‌మెంట్ మీద హవాయ్ చెప్పులు కొనేరుస్మా! పది కాలాల పాటు మన్నేలా ఏ బాటావో మేలి రకపు తోలువి ఆకు జోళ్ళు కొనండి" అంటూ చెప్పాడా?"

భారతి అవతల్నుంచి ఏం సమాధానం చెప్పిందో వసంతరావుగారికీ, రత్నమాలకూ వినిపించలేదు మరి. *

